ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 14-08-2024 సమయం13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రానున్న మూడు రోజుల్లో భారీ వర్ష సూచనల నేపథ్యంలో రాష్ట్రంలో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అధికారులు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదేశించారు

2. కేంద్ర సమాచార , ప్రసార శాఖ ఆధ్వర్యంలోని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన 'తెలుగు స్వాతంత్ర్య సమరయోధుల చిత్ర ప్రదర్శన 'ను రాజ్యసభ సభ్యుడు వి. విజయేంద్ర ప్రసాద్ ఈ ఉదయం ప్రారంభించారు.

3. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన సేవా పతకాలకు రాష్ట్రం నుంచి 14 మంది పోలీసులు ఎంపికయ్యారు.

4. రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. ఈరోజు పలు జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది.

**<u>పొంగులేటి-వర్షాలు</u>**

రానున్న మూడు రోజుల్లో భారీ వర్ష సూచనల నేపథ్యంలో రాష్ట్రంలో ఎలాంటి ప్రాణ నష్టం , ఆస్తి నష్టం జరగకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు. భారీ వర్షాలపై ఈ రోజు ఉన్నత స్థాయి సమీక్ష చేసిన మంత్రి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావుతో కలిసి జిల్లా కలెక్టర్లతో

వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వివిధ జిల్లాల పరిస్థితిని మంత్రి కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. జనజీవనానికి ఆటంకం కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ఈ సందర్భంగా సహాయక చర్యల కోసం ప్రతి జిల్లాకు కోటి రూపాయలు విడుదల చేసినట్లు తెలిపారు. సెలవులో ఉన్న అధికారులు , సిబ్బందిని వెంటనే విధులకు పిలిపించాలని, వర్షాల పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లకు సూచించారు. గ్రేటర్ హైదరాబాద్‌లో మున్సిపల్, మెట్రో వాటర్ బోర్డు , ట్రాఫిక్ విభాగాలు సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు.

(డెస్క్)

సీబీసీ-ఫోటో ఎగ్జిబిషన్

కేంద్ర సమాచార , ప్రసారశాఖ ఆధ్వర్యంలోని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ , హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన 'తెలుగు స్వాతంత్ర్య సమరయోధుల చిత్ర ప్రదర్శన 'ను రాజ్యసభ సభ్యులు వి. విజయేంద్ర ప్రసాద్ , హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి బి. జగదీశ్వర రావు ఈ ఉదయం ప్రారంభించారు సాలార్ జంగ్ మ్యూజియం మొదటి అంతస్తులో ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శన వచ్చే ఆదివారం వరకు ప్రజల సందర్శన కోసం అందుబాటులో ఉంటుంది. ఈ ప్రదర్శనలో తెలుగు స్వాతంత్ర్య సమరయోధుల జీవిత విశేషాలతో పాటు , జాతీయ జెండా పరిణామ క్రమం , స్వాతంత్ర్యం తర్వాత దేశం వివిధ రంగాలలో సాధించిన అరుదైన విజయాలను కూడా పొందుపరిచారు. ఈ సందర్భంగా ఎంపీ విజయేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ , స్వాతంత్ర్య ఉద్యమ ఘట్టాలను ఒకే చోట చూడటం ద్వారా భావి తరాలకు దేశ చరిత్రపై అవగాహన పెరుగుతుందని అన్నారు.

(Sound byte- MP)

కేంద్రీయ విశ్వవిద్యాలయం ఉప కులపతి  B జగదీశ్వరరావు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర ఘట్టాలను ఈ ప్రదర్శన భావితరాలకు చక్కగా వివరించిందని చెప్పారు.

(Soundbyte- VC)

---MSL

పోలీసు పతకాలు

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పతకాలకు రాష్ట్రానికి చెందిన పలువురు పోలీసులు ఎంపికయ్యారు. రాష్ట్రపతి విశిష్ట సేవా పతకం , అత్యుత్తమ సేవా పతకం, శౌర్య పతకం వంటి విభాగాల్లో మొత్తం  14 మంది పోలీసు అధికారులు , సిబ్బంది ఈ గౌరవాన్ని అందుకున్నారు. విధి నిర్వహణలో అసాధారణ ధైర్యాన్ని ప్రదర్శించినందుకు గాను కానిస్టేబుల్ కట్రావత్ రాజు నాయక్కు శౌర్య పతకం లభించింది. పోలీసు శాఖలో సుదీర్ఘకాలం పాటు నిబద్ధతతో, అంకితభావంతో పనిచేసినందుకు గాను అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్  సిద్దయ్య మైథారి, హెడ్ కానిస్టేబుల్   హుస్సేన్ నిడమనూరి విశిష్ట సేవా పతకానికి ఎంపికయ్యారు. మరో 11 మంది పోలీసుల సిబ్బందికి అత్యుత్తమ సేవా పతకాలు లభించాయి. అగ్నిమాపక శాఖలో నలుగురికి, హోంగార్డు-సివిల్ డిఫెన్స్ శాఖల్లో ఇద్దరికి, జైళ్ల శాఖలో ఒకరికి అత్యుత్తమ సేవా పతకాలు లభించాయి.

(డెస్క్)

వర్షాలు

రాష్ట్ర వ్యాప్తంగా పలు చోట్ల భారీ వర్షాలు కొనసాగడంతో లోతట్ట ప్రాంతాలు నీట ముని గి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పలు ప్రాంతాల్లో రోడ్లపైకి నీరు చేరి రవాణా స్థంభించగా , పొలాల్లోకి నీరు చేరి పంటకు నష్టం వాటిల్లింది. వర్షాలు  , వరదల కారణంగా నీట మునిగిన

ఆయా ప్రాంతాల్లో అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు.

(డెస్క్)

**బ్రేక్**

సంగారెడ్డి-సింగూరు

సంగారెడ్డి జిల్లాలోని సింగూరు ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతుంది. ప్రాజెక్టు 11వ గేటు 1.5 మీటర్లు ఎత్తి 7 వేల 694 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. 1265 క్యూసెక్కుల నీటిని వినియోగించి విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నారు.
(పీటీసీ, సంగారెడ్డి)

సిరిసిల్ల-వర్షాలు కలెక్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా నిన్న రాత్రి ఓ మోస్తారు వర్షం కురిసింది. అత్యధికంగా ఇల్లంతకుంటలో 60.6 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. ఈరోజు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సూచనల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఒక ప్రకటనలో సూచించారు.

(పీటీసీ, సిరిసిల్ల)

ఖమ్మం-వర్షాలు

ఖమ్మం జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లాలోని అన్ని పాఠశాలలకు సెలవు ప్రకటించారు. మున్నేరు నదిలో నీటిమట్టం పెరిగింది. తిరుమలాయపాలెం మండలంలో ఆకేరు నది ఉధృతంగా ప్రవహిస్తుండడంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.

(పీటీసీ, ఖమ్మం)

మంచిర్యాల -వర్షాలు

మంచిర్యాల జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. జిల్లాలోని కన్నెపల్లిలో అత్యధికంగా 23.5 సెంటీమీటర్ల వర్ష పాతం నమోదైంది. వర్షాల కారణంగా జిల్లాలో 3 వేల 436 ఎకరాల్లో పంట దెబ్బతిన్నట్టు వ్యవసాయ అధికారులు ప్రాథమిక అంచనా వేసారు.

(పీటీసీ మంచిర్యాల)

కొమురం భీం ప్రాజెక్ట్

ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు మండలంలోని ఆసిఫాబాద్ కొమరం భీమ్ ప్రాజెక్టులోకి వరద నీరు వచ్చి చేరుతుంది. ప్రస్తుతం మూడు గేట్లు ఎత్తి 9312 క్యూసెక్కుల వరద నీటిని దిగువకు వదులుతున్నారు.

(పీటీసీ, ఆసిఫాబాద్)

కిషన్ రెడ్డి - వర్షాలు

వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలకు రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం పూర్తి సహకారం అందిస్తుందని కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి తెలిపారు. బీజేపీ కార్యకర్తలు కూడా సహాయక కార్యక్రమాల్లో ప్రజలకు అండగా నిలబడుతున్నారని పేర్కొన్నారు. వరద ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, వారికి అవసరమైన ఆహారం ఇతర సౌకర్యాలను కల్పించాలని కిషన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కేంద్ర హోంమంత్రి ఆదేశాల మేరకు ఇప్పటికే 7 **NDRF** బృందాలు రాష్ట్రానికి చేరుకొని వివిధ ప్రాంతాల్లో స్థానిక ప్రభుత్వ యంత్రాంగంతో కలిసి పనిచేస్తున్నాయని తెలిపారు.

(డెస్క్)

వాతావరణం

రాష్ట్రంలో ఈరోజు, రేపు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. పలు రేపు ఉదయం వరకూ మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో అక్కడక్కడ అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఈ మూడు జిల్లాల్లో ఈ రోజు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలన్నిటికీ సెలవు ప్రకటిస్తూ పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి, కామారెడ్డి, మహబూబాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, ములుగు, నిర్మల్, నిజామాబాద్, సూర్యాపేట జిల్లాల్లో కూడా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది.

(డెస్క్)

వికారాబాద్-భూకంపం

వికారాబాద్ జిల్లా పరిగి మండలం బసిరెడ్డిపల్లిలో ఈ తెల్లవారు జామున భూమి స్వల్పంగా కంపించిందని గ్రామస్థులు తెలిపారు. ఈ తెల్లవారుజామున 4 గంటల సమయంలో పెద్ద శబ్దంతో మూడు, నాలుగు సెకండ్లు భూమి కనిపించింది.

(పీటీసీ, వికారాబాద్)

కిసాన్ సమ్మాన్ నిధి-సిరిసిల్ల బైట్

ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం ద్వారా వచ్చే డబ్బులు తనకు పంట పెట్టుబడులకు ఉపయోగపడుతున్నాయని, రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం జోగాపూర్ గ్రామానికి చెందిన లబ్దిదారు బోరుగాయ భూమయ్య ఆకాశవాణి ప్రతినిధితో చెప్పారు.

(సౌండ్ బైట్ బోరుగాయ భూమయ్య)

పిటిసి, సిరిసిల్ల

**CLOSING**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి సాయంత్రం 6 గంటల 10 నిమిషాలకు ప్రాంతీయ వార్తలు వింటారు.